# యాదాద్రీశుని సేవలో జస్టిస్ పి.లక్ష్మణారెడ్డి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జస్టిస్ పి.లక్ష్మణారెడ్డి లోకాయుక్త ఆంధ్ర ప్రదేశ్ వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా అనంతరం ఆలయ ఈవో భాస్కర రావు వారికి శ్రీ స్వామి వారి ప్రసాదం అందజేశారు.


సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 03, సెప్టెంబర్ 2024 పేజీలు - 8


# 7వ కాల్వకు గండి పడ్డ ప్రదేశాన్ని పరిశీలించిన మంత్రి ఉత్తమ్

### ముఖ్యమంత్రితో మాట్లాడి నష్టపోయిన రైతులందరికీ పంటనష్టం అందేలా ఏర్పాటు చేస్తాం

### కోదాడలో ఇద్దరు చనిపోవడం బాధాకరం

### కోదాడ పట్టణంతోపాటు మండలంలోని చిమిర్యాల, నల్లబండగూడెం తెలంగాణ సరిహద్దు ప్రాంతాల పరిశీలన




కోదాడ, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామచంద్రపురం గ్రామం వద్ద సాగర్ ఎడమ కాలువకు గండి పడ్డ ప్రదేశాన్ని, కోదాడ పట్టణంలోని మండలంలోని వరదతో దెబ్బతిన్న ప్రాంతాలను, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత వాతావరణ శాఖ సూచనల మేరకు, తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పటంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ, దురదృష్టవశాత్తు తెలంగాణ రాష్ట్రంలోనే, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గంలలోఅత్యధిక వర్షపాత నమోదు అయ్యి ఇద్దరి ప్రాణాలు కోల్పోవడం, చాలామంది ఇళ్లలో వరదనీరు చేరడం బాధాకరం. వీటన్నిటికీ కలిపి రిలీఫ్ చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. అలాగే సాగర్ ఎడమ కాలువ నీటిపై పాలేరు నుంచి బ్యాక్ వాటర్ పెరిగి, కాలువ కట్టలు మెత్తబడి ఎడమ కాలువకు గండి పడటం జరిగింది. 300 ఎకరాల పంటపొలాల పైకి నీళ్లు వెళ్లాయి కానీ, అదృష్టవశాత్తు ఊర్లోకి వరద నీరు పోలేదు. ఈ మూడు వందల ఎకరాలకు నష్టపోయిన రైతులందరికీ ముఖ్యమంత్రితో మాట్లాడి తగిన నష్టపరిహారం అందేలా ఏర్పాటు చేస్తాం. అదేవిధంగా వరద ఉధృతి కొంచెం తగ్గిన తర్వాత, వారం రోజుల్లో ఎడమ కాలువ మరమ్మత్తుల పనులు చేపట్టి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కాలువ దగ్గర ఉన్న బ్రిడ్జి క్లోజ్ చేస్తాం. అలాగే రాష్ట్ర ప్రజలంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉత్తమ్ సూచించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్, పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, మాజీ ప్రజాప్రతినిధులు ఎర్నేని బాబు, పారా సీతయ్య,వంగవీటి రామారావు, నడిగూడెం మాజీ ఎంపీపీ ఏతాకుల జ్యోతి మధుబాబు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





***నల్గొండ జిల్లా బ్యూరో***

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో గణేష్ ఉత్సవాలపై ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటి, పీస్‌కమిటీ సభ్యులు అన్ని శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలని నిర్వహించాలని కోరారు. విద్యుత్‌శాఖ అధికారులు ప్రతి మండపానికి వెళ్లి తనిఖీ చేసి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, నిమజ్జనం చే సే చోట గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. అందరూ మట్టి వినాయకులనే వాడే విధంగా అవగాహన కల్పించాలన్నారు. జిలా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా పోలీస్ తరుపున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులు అహ్మద్‌ఖలీల్, బీరెల్లి లక్ష్మీనారాయణ, గుడిపల్లి లక్ష్మీ, నెల్లికంటి సత్యం, మాదగోని శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ కోర్టును పరిశీలించిన జిల్లా జడ్జి



కోదాడ, మేజర్‌న్యూస్ : రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో కోర్టు లోపలికి వరద నీరు చేరడంతో పలు కేసులకు సంబంధించిన ఫైల్స్ తడిసి ముద్దయ్యాయి. ఈ నేపథ్యంలో సోమవారం సూర్యాపేట జిల్లా జడ్జి గోవర్ధన్ రెడ్డి సబ్ జడ్జ్ శ్యాం కుమార్ తో కలిసి కోర్టును సందర్శించి తడిసిన ఫైల్స్ ను పరిశీలించారు. భారీ వర్షాల నేపథ్యంలో కోర్టు భవనంలోకి వరద నీరు చేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కోర్టు సిబ్బందికి సూచించారు. కోదాడ కోర్టులో నెలకొన్న పరిస్థితులను హైకోర్టు వారి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అడిషనల్ జూనియర్ జడ్జి భవ్య బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, శరత్ బాబు, ఉయ్యాల నరసయ్య, మంద వెంకటేశ్వర్లు, నవీన్ కుమార్, కోడూరు వెంకటేశ్వర్లు,అబ్దుల్ రహీం,పాషా, కరీముల్లా, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూసీ నదికి పోటెత్తిన వరద ప్రవాహం

### 4 అడుగుల మేర 7 గేట్లు ఎత్తి

### కొనసాగుతున్న నీటి విడుదల

### తెరుచుకున్న మూసి గేట్లు



***ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో***

హైదరాబాద్ పరిసరాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు మూసీ రిజర్వాయర్‌కు వరద ప్రవాహం పెరిగింది. దీంతో అధికారులు 7గేట్లు ఎత్తి నీటిని కిందకు వదులుతున్నారు. పూర్తిస్థాయి నీటిమట్టం 645.00 అడుగులు ఐతే ప్రస్తుత నీటిమట్టం 642.90 అడుగులుగా ఉంది. ప్రాజెక్టులోకి 12వేల క్యూసెక్కులు ఇన్ఫ్లో వస్తుండగా కేతేపల్లి మండలంలోని మూసి 7 గేట్ల ద్వారా 18 వేల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. భారీ వర్షాల దృష్ట్యా కుడి, ఎడమ కాలువలకు నీటిని హెల్ప్ చేశారు. వలిగొండ మండలం సంగెం గ్రామ సమీపంలోని భీమలింగం వద్దలో లెవల్ బ్రిడ్జిని తాకుతూ మూసీ నది ప్రవహిస్తోంది. మూసీ ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో సంగెం గ్రామ సమీపంలోని బ్రిడ్జికి ఇరువైపులా వాహనాలను పోలీసులు నిలిపివేశారు. దీంతో వలిగొండ మండలం సంగెం, భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామాలతో పాటు పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.మరోవైపు జిల్లాలోని బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద మూసీ ఉప్పొంగుతోంది. రుద్రవెల్లి గ్రామ సమీపంలోని లోలెవల్ వంతెనను తాకుతూ మూసి వరద ప్రవహిస్తుండటంతో బీబీనగర్, పోచంపల్లి మండలాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. హైదరాబాద్ పరిసరాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మూసీ నదికి వరద పోటెత్తే అవకాశం ఉంది. ఈ రెండు గ్రామాల పరిధిలో లో లెవల్ బ్రిడ్జిల పైనుంచి ప్రయాణికులు దాటే సాహసం చేయవద్దని పోలీసులు ప్రయాణికులకు విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు కేతేపల్లి మండలం భీమవరం వద్ద బ్రిడ్జిపై మూసి ప్రవాహం వెళుతుండడంతో సూర్యాపేట మిర్యాల మిర్యాలగూడ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి..

సూర్య



# ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ః జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణ నందు సోమవారం ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. స్వచ్ఛందంగా రక్తదాన శిభిరంలో 20 మంది జన సైనికులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పులిహోర, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిండూ నూరేళ్లు ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న జనసైనికులకు, మెగా అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె జానీపాషా, కనకయ్య, భార్గవ్, అనిల్, లింగేష్, యాదవ్ ఎస్‌కె మసూద్ పాషా, ఈ నాగి, కె.మహేష్, కె.జాన్, వలి, రాజు, పరమేష్, పాశం చందరావు, బి.సేవ్య మని, శ్రీనివాస్,భిక్షం తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్





జన్మదిన వేడుకలు నేరేడుచర్ల మండల కేంద్రంలో ప్రధాన కూడలి వద్ద 56 కేజీల కేక్‌ని కట్ చేసి హుజూర్‌గనర్ నియోజకవర్గ జనసేన ఇంచార్జీ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం జనసైని కులతో కలిసి 56 కేజీల కేక్‌ని కట్ చేసి, బాణాసంచా కాల్చి వేడుకలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ పవన్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో తెలంగాణలో జనసేన పార్టీని విస్తరించి తెలంగాణలో కూడా సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అయ్యప్పమాల ధారణ చేసిన స్వాములకు, జన సైనికులలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమ్మ రాజు, శ్రీను, సాయి చరణ్, కీసర నరేష్, చారి, నాగ, మధు, యశ్వంత్, చందు, రాకేష్, అంజి, ఫహీం, వెంకన్న, కాలం సైదులు, రాంతుల్లా మొదలగు జనసైనికులు పాల్గొన్నారు.

**కోదాడ :** కోదాడ పట్టణంలో మెగా ఫ్యాన్స్ జనసేన కార్యకర్తల ఆధ్వర్యంలో పవర్ స్టార్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మెగా ఫ్యాన్స్ రాష్ట్ర నాయకులు ఏ ఎస్ ఆర్ వృక్షం చైర్మన్ ఆవుల సైదేశ్వరరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సినీరంగంలో రాజకీయరంగంలో చరిత్ర సృష్టించిన అభిమన్యుడని కొని ఆడారు ఈ సందర్భంగా పట్టణంలో అభిమానులు రక్తదానం చేసి మొక్కలు నాటారు. అనంతరం ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనాథాశ్రమంలో అన్నదాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శీలం నాగరాజు. జె ఆర్ కె నాయుడు. ధగడ్ గోపి.కస్తూరి సురేష్. తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సహకారంతో ఎల్‌వోసి చెక్కు అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన జోలం యాలాద్రి తండ్రి సాయిలు ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మందుల బీరప్ప మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఆర్థిక పరిస్థితిని వివరించినారు. వెంటనే స్పందించిన ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రభుత్వం నుండి రూ.3లక్షల రూపాయల ఎల్‌ఓసినీ మంజూరు చేయించినారు. అట్టి ఎల్‌ఓసీనీ సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మందుల బీరప్ప స్థానిక కాంగ్రెస్, సిపిఐ నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి, ఆరకంటి పాపయ్య, మందుల స్వామి, బొడ్డుపల్లి వెంకన్న, మురారి శెట్టి యాదయ్య, మందుల అంజయ్య, మందుల నరసింహ, చిలక రాజు నరసింహ, అయిత రాజు పెద్దలు, అయితే గోని సైదులు, ఎల్లంకి రమేష్, ఓర్సు వెంకన్న, బొడ్డుపల్లి నరసింహ, బొల్లం యాదగిరి, పాలంచి సైదులు, భీమనపల్లి చంద్రయ్య, వల్లూరి యాదయ్య, సిపిఐ నాయకులు మునుగోటి దయాకర్, మందుల పాండు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు మండలంలోని చోల్లెడు, ఇప్పర్తి గ్రామాలకు చెందిన





పలువురు ఇటీవల అనారోగ్యానికి గురి అయి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చోల్లేడు గ్రామానికి చెందిన నామోజు పద్మ భర్త నర్సింహ చారి రూ.28000/- మరియు ఇప్పర్తి గ్రామానికి చెందిన దేవర మల్లేశ్ కు మంజూరు అయిన రూ.31,500/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమన పల్లి సైదులు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, తాజా మాజీ సర్పంచ్ లు జాల వెంకన్న,జనిగల సైదులు,చోల్లేడు తాజా మాజీ ఉప సర్పంచ్ గోదల శంకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగపాక రవి, బొజ్జ మల్లయ్య,మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్ ,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫిక్, జనిగల ముత్యాలు, కదిరే లింగయ్య, కొంక నాగరాజు, కొంకస్వామి, చీమల రాజు యాదవ్, ఆవుల శ్రీనివాస్ యాదవ్, మద్ది చంద్రారెడ్డి,బొజ్జ వెంకటేశ్వర్లు ,దోటి వెంకన్న, ఆడేపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీ డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం(మేజర్‌న్యూస్)ః నారాయణపురం మండలంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పవన్ కళ్యాణ్ వీర అభిమాని గంగాపురం సాయి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం కండర క్షిణిత బాధితులకు అన్నదానం చేసి తన అభిమాని పై ఉన్న ప్రేమను చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కవి, అభిమానులు అందే నరేష్, చిలివేరు శ్రీశైలం, లింగంపల్లి జంగయ్య, తదితరులు పాల్గోన్నారు.

# దివంగత నేత స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ నందు వారి విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పూలబాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కీర్తిం అంతం లేనిదని, వారు అందించిన పరిపాలన, ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి వారు చేసిన సేవలు తరతరాలకు ఆదర్శం అలాంటి గొప్ప నాయకున్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి, తెలుగు ప్రజలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్‌ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# వరద ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మార్వో, మున్సిపల్ కమీషనర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ : మిర్యాలగూడలో గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల మిర్యాలగూడ పట్టణంలోని 10వ వార్డ్, సిఐటియు ఆఫీస్ దగ్గర ముంపు ప్రాంతాలను పర్యవేక్షిస్తున్న ఎమ్మార్వో, మున్సిపల్ కమీషనర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్ముడబోయిన అర్జున్, ఎమ్మెల్యే ముంపు ప్రాంతాల ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించి సహాయక చర్యలను చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్‌ఆర్ బ్రదర్స్, అర్జున్,యువసైన్యం పాల్గొన్నారు.

# 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ సహకారంతో అన్నదానం

భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో శ్రావణమాసం చివరి అమావాస్య సందర్భంగా భువనగిరి మున్సిపాల్ పరిదిలోని 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ ఆర్థిక సహకారంతో భక్తులకు సుమారుగా 600 మందికి అన్నదానం మరియు స్వామి వారికి పూజా కార్యక్రమములను ఘనంగా నిర్వహించారు.ఈ మహ కార్యక్రమములో గాదె శ్రీనివాస్,కొల గంగాధర్,లక్ష్మణ్,ఆలయ కమీటి సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## వేణుగోపాల్



మర్రిగూడ మేజర్ న్యూస్ః వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలో ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా అధికారులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల స్పెషల్ అధికారి వేణుగోపాల్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో ఎంపిడీవో మునయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించాలని ఆయన సూచించారు. అనంతరం ఎంపిడీవో మునయ్య మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని చెత్త సేకరణ త్రాగునీరు, పారిశుద్యం, డంపింగ్ యార్డ్, రోజు నిర్వహించే పనులపై మరింత ఫోకస్ చేయాలన్నారు. త్వరితగతిన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలన్నారు. అనుమతి తీసుకోకుండా విధులకు హాజరు కాకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. విద్యుత్ సమస్యపై పలు ఫిర్యాదులు వస్తున్నాయని భారీ వర్షాలు ఉన్నందున విద్యుత్అంతరాయం లేకుండా చూడాలని ఏఈ రాజే ష్కు సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల గ్రామాల్లో జరిగే నష్టాలపై ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపిఓ రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించాలి

## కెఆర్సీపురంలో గండిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం



నడిగూడేం, మేజర్న్యూస్ : కెఆర్సీపురంలో గండిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సోమవారం పరిశీలించారు. పంట నష్టాన్ని రైతులను ఆడిగి తెలుసకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే రైతులకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఇళ్ళు కూలి పోయిన వారికి ఇళ్ళు కట్టించాలని డిమాండ్ చేసారు. వరద సహాయక చర్యలు ముమ్మరం చేయాలన్నారు.

# మండల స్పెషల్ అధికారిగా వేణుగోపాల్ బాధ్యతల స్వీకరణ



మర్రిగూడ మేజర్ న్యూస్ః మర్రిగూడ మండల స్పెషల్ అధికారిగా బి. వేణుగోపాల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ స్పెషల్ అధికారిగా ఉన్న అగ్రికల్చర్ ఎడి ఎల్లయ్య బదిలీపై వెళ్లడంతో వేణుగోపాల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మునయ్య, తహసిల్దార్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్ 42% పెంచాలి

## బీసీ సంక్షేమ విద్యార్థి సంఘం




చండూర్, మేజర్న్యూస్ ః బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి సంఘం యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు నల్గొండ జిల్లాలో కలెక్టరేట్ ముట్టడించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర కులగణన చేపట్టాలని బీసీ రిజర్వేషన్లు 42% పెంచాలని డిమాండ్ చేశారు. సమగ్ర కులగణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ విద్యార్థి సంఘం పక్షాన డిమాండ్ చేయడం జరిగింది. బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నల్లమధు యాదవ్, జనరల్ సెక్రటరీ కందుల వెంకటేష్ గౌడ్, నాయకులు శివ, వంశీకృష్ణ, హేమంత్ నవీన్ చంద్ర వినయ్, బిసి విద్యార్థి నాయకులు కలెక్టరేట్ ముట్టడిలో పాల్గొన్నారు.

## గాంధీజీ ఫౌండే షన్ ఆధ్వర్యంలో

# నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

## ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం

## డాక్టర్ కోడి శ్రీనివాసులు దంపతులు



చండూర్, మేజర్న్యూస్ ః రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులుపంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఈ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదిన ప్రారంభించిన నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం సోమవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు తొమ్మిదవ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందస్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, కోడి అరుణలు మాట్లాడుతూ ఈ జీవితం ఉన్నంత వరకు నిరుపేదలకు సేవలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, బోడ యాదయ్య, ఋషిపాక యాదగిరి, గణేష్, బోడ విజయ్గోపి తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి దేవాలయంలో

# అమావాస్య భోజనాలు



చింతపల్లి, మేజర్న్యూస్ : ప్రతి అమావాస్యకు రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సోమవారం స్వర్గీయ ఇడుకుల్ల ఎట్టయ్య కుటుంబ సభ్యులు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాస భాస్కర్, స్టార్ టీవీ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన మాల్ మార్కెట్ యార్డ్ ట్రేడర్స్‌ల వ్యాపారస్తులు



చింతపల్లి, మేజర్న్యూస్ : సోమవారం మాల్ మార్కెట్ యార్డ్ ట్రేడర్స్ సమస్యల మీద దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్. బాలు నాయక్ నీ కలిసినట్లు కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు రామీని.నగేష్, సాయి రెడ్డిగూడెం మాజీ సర్పంచ్ కేశగొని రవీందర్ గౌడ్, దర్శన్, కొండల్ రెడ్డి, రాజు, దేశి రామ్, కే.మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఫౌతిని రద్దు చేయాలని కలెక్టర్ కార్యలయం ముందు ధర్నా



భువనగిరి మేజర్న్యూస్ఃమోటకొండూర్ మండల కేంద్రంలోని సికిందర్ నగర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు సోమవారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యలయం ముందు అక్రమ ఫౌతిని రద్దు చేయాలని కోరుతు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పెద్దకొట్ల.చిన్నయ్య,కొంతం మోహన్‌రెడ్డి మాటలాడుతు అక్రమ ఫౌతిని రద్దు చేయాలని,అందుకు సహకరించిన అధికారులను శిక్షించాలని,గతంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్తులకు కేటాయించిన ఇండ్ల స్దలాల భూమిని కాపాడాలని తెల్పారు. సికిందర్ నగర్ గ్రామములో భూమి సర్వే నెంబర్-533బిలో షేక్ ఖాసిం భర్త గఫర్ పేరు మీద గల భూమిని తప్పుడు మరణ దృవ పత్రాలతో ,స్దానికేతరులు చేసిన తప్పుడు పంచనామాను,4 ఎకరాల భుమి తప్పుడు ఫౌతిని రద్దు చేసి న్యాయం చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేసారు. సికిందర్ గ్రామము సర్వే నెంబర్ 533బిలో 8 ఎకరాల 28 గుంటల భూమిని 1987 సంవత్సరంలో నలుగురు రైతుల నుంచి అప్పటి ప్రభుత్వం కొనుగొలు చేసి సికిందర్ నగర్ గ్రామ ప్రజలకు ఇండ్ల స్దలాల నిమిత్తం పంపిణీ చేసినది. అందులో ఇప్పటికే అప్పటి ప్రభుత్వ హయంలో గవర్నమెంట్ పట్టాలు ఇచ్చి,ఇండ్ల నిర్మాణం కూడ చేసారని,మిగిలిన స్దలంలో గ్రామ పంచాయితి నర్సరీ,కమ్యూనిటి హల్ నిర్మాణం,నూతన గ్రామ పంచాయితి భవనంనకు శంకుస్దాపన కూడ జరిగినదని తెల్పారు. తప్పుడు ఫౌతి చేసిన అధికారులపై విచారణ చేయాలని,భాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయం జరిగేవరకు తమ పోరాటం ఆగదు అని తెల్పారు. ఈ ధర్నా కార్యక్రమములో పి.చిన్నయ్య,కొంతం మోహన్‌రెడ్డి, పసల చిన్నయ్య,చిన్నాబత్తిని బాలస్వామి,పంతుల బాల స్వామి, చిన్నాబత్తి కస్పారాజు,బందనాదం రాజు,ఆరోగ్యమ్మ,నిర్మాల,రాజన్,జ్యోతి, పలువురు గ్రామస్తులు పాల్గోన్నారు.

# గణేష్ విగ్రహాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు

## ఏసీపీ, పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలు

యాదగిరిగుట్ట, మేజర్న్యూస్ : సోమవారం యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రాబోవు గణేష్ ఉత్సవాలకు సంబంధించి గణేష్ ఉత్సవ కమిటీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి లతో ఏసీపీ యాదాద్రి, యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో సీసీ కెమెరాలు ఇన్‌స్టాల్ చేసుకోవడం గణేష్ విగ్రహాల వద్ద తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలను వివరించడం జరిగింది.

సూర్య



# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి




వలిగొండ, మేజర్‌న్యూస్ : ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి15వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్,జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్మెంట్, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలతో బడిఈడు పిల్లల నుండి పండు ముసలి వారి వరకు సంక్షేమ సారధిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వారు భౌతికంగా మనకు దూరం ఉన్న వారి పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో ఇప్పటికీ కలకాలం నిలిచి ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, సామ రామిరెడ్డి, కాసుల వెంకన్న, మారగోని నరసింహ ఎండి సయ్యద్ బాబా గంజి నారాయణ చిలుగురి సత్తిరెడ్డి కొండూరు సాయి, రాచమల్ల తిరుపతయ్య ఎమ్మే మల్లేశం ముత్యాలు పబ్బు లక్ష్మయ్య పాల్గొన్నారు.

**రామన్నపేట :** పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రహదారి బంగ్లాలో ఉమ్మడి రాష్ట్ర



ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు మర్చిపోలేమని రైతే రాజ్యం తెచ్చిన మహానీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, నాయకులు వనం చంద్రశేఖర్, జెల్లా వేంకటేశం, ఎండి అక్రమ్, రామిని రమేష్,కోటా సుధాకర్, ఎండి నాసార్, గురజాల అంజిరెడ్డి, కొత్తపల్లి అబ్రహం కుమార్, బొడ్డు శంకరయ్య, ఎండి మహబూబ్ అలీ, రిజ్వాన్ గొలుసుల ప్రసాద్, లెంకల ప్రవీణ్, ఎండి అజార్, గురుకు శివ, నోముల ప్రవీణ్, ఎండి జానీ, కక్కిరేణి రవీందర్, మారయ్య, గణేష్ పాల్గొన్నారు.

**మునుగోడు :** తెలుగు రెండు రాష్ట్రాల ప్రజలు హృదయాల్లో మరుపురాని మహానేత




డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీమనపల్లి సైదులు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం నందు కాంగ్రెస్ నాయకులతో కలిసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చి,పేదవాడి జీవితానికి భరోసా ఇచ్చి తెలుగు ప్రజల హృదయాలు చెరగని సంతకం చేసిన ఘనుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు.రైతు బాంధవుడు, ప్రజా నాయకుడు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు,యాదవ సంఘం మండల అధ్యక్షుడు సాగర్ల లింగ స్వామి, మాజీ సర్పంచులు మిరియాల వెంకన్న, జెనిగల సైదులు,జాల వెంకన్న, మండల నాయకులు మందుల బీరప్ప,పందుల భాస్కర్, పాలకూరి యాదయ్య, పుట్ట శ్రీనివాస్ రెడ్డి, కుంభం చెన్నారెడ్డి, గోపగోని పాపయ్య, సోమగోని రమేష్, పోగుల ప్రకాష్, జిల్లా వెంకటేష్, ముచ్చపోతుల శ్రీనివాస్, టిపిసిసి సోషల్ మీడియా మునుగోడు మండల కన్వీనర్ పగిళ్ల చింటూ,ఉప్పునూతల వెంకటేశ్వర్లు బుడిగపాక రవి తదితరులు పాల్గొన్నారు.



**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతపల్లి మండల కేంద్రంలోని వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అదేవిధంగా మాల్ వెంకటేశ్వర్ నగర్ లో వైఎస్ఆర్‌కి ఘనంగా నివాళులర్పించారు.

**కోదాడ :** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సోమవారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రమీల టవర్ ఎదురుగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు



ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన చేసిన సేవలను కొనియాడారు.పేదలకు ఆరోగ్యశ్రీ,బీద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకాలతో రాష్ట్రాన్ని పరిపాలించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎండి ఫాతిమా కాజా మొయినుద్దీన్, నెమ్మాది దేవమని, రావెళ్ళ కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, మేకపోతుల సత్యనారాయణ, చందు సత్యనారాయణ, చింతపండు నరసింహారావు, పసుపులేటి నరసింహారావు, పోతురాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**నల్గొండటౌన్ :** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ



సీఎం, దివంగత నేత వైయస్సార్ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి కులమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, ప్రదీప్ నాయక్, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, పాదం అనిల్, పోలే జయకుమార్, తోలకోప్పుల గిరి, కిన్నెర అంజి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ 15వ వర్దంతిని పురస్కరించుకుని మున్సిపాలిటి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్దానిక అంబెద్కర్ చౌరస్తా వద్ద అయన చిత్ర పటానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు.ఈ సందర్బంగా నాయకులు మాటలాడుతు వైయస్ఆర్ చేసిన సేవలను కొనియాడినారు.పేదల పక్షాన అనేక సంక్షేమ పథకాలను తీసుకు వచ్చిన ప్రజా నాయకుడు అని అన్నారు.ఈ కార్యక్రమములో మున్సిపాల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నర్సింహరెడ్డి,నాయకులు పైళ్ల సోమిరెడ్డి, అవిలుమల్లు, వెంకన్న, రాజు, మల్లారెడ్డి, సమీర్, శ్రీను అనుబంద సంఘాల నాయకులు పాల్గోన్నారు.



**ఆత్మకూర్(ఎం) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ఆర్




15వ వర్దంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఘనంగా నిర్వమించారు. ముందుగా అయన చిత్రపటానికి పూలమాల వేసిన మండల కాంగ్రేస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి.అనంతరం మాటలాడుతు తెలంగాణ అభివృద్దికి ప్రత్యేక చొరవ తీసుకున్న గొప్ప నాయకుడు అని తెల్పారు.పేదల కోసం ఆరోగ్యశ్రీ పధకం,రైతులకు రైతు రుణమాఫీ చేసిన రైతుబాంధవుడు అని తెల్పారు.విద్యార్దులకు ఫీజు రియంబర్ మెంట్ పధకం తీసుకు వచ్చి ఎందరో విద్యార్దులకు వెలుగును ఇచ్చిన విద్యాదాత అని అన్నారు.రైతుల కష్టాలను చూసిన వ్యక్తిగా రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చారని తెల్పారు.ఈ కార్యక్రమములో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి,మాజీ ఎంపిపి తండ రాజశేఖర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ .న్నాయి కోడే నగేష్,మండల కాంగ్రేస్ పార్టీ ప్రదాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దులు తదితరులు పాల్గోన్నారు.

**భువనగిరి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్



రాజ్‌శేఖర్‌రెడ్డి 15వ వర్దంతి వేడుకలను భువనగిరి పట్టణంలోని విద్యానగర్ కాలనీ లో జిల్లా కాంగ్రేస్ సేవాదళ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వర్దంతి వేడుకలకు ముఖ్య అతిధిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గోన్ని వైయస్ఆర్ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. ఈ సందర్బంగా మాటలాడుతు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముక్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ ప్రాంతంనకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి అభివృద్దిని చేసారని తెల్పారు.అదేవిదంగా పేదల కోసం ఆరోగ్యశ్రీ పధకంను తీసుకు వచ్చారని ,విద్యార్దులకు ఫీజు రియంబర్స్‌మెంట్ పధకం,రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడినారు.ప్రజల హృదయాలలో నిలిచిన నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమము సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పిట్టల బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు.పిట్టల బాలరాజు మాటలాడుతు మనస్సున మహరాజు అని,సంక్షేమ పధకాలతో పేదల హృదయాలలో నిలిచిన మహనుబహుడని కొనియాడినారు. ఈ కార్యక్రమములో పీసీసీ జనరల్ సెక్రటరీ ప్రమోద్‌కుమార్, భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పీసీసీ డెలిగెట్ తంగళ్లపల్లి రవి కుమారు,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేష్,మాజీ కౌన్సిలర్ భాషబోయిన రాజేష్,జిల్లా కాంగ్రేస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్,తదితరులు పాల్గోన్నారు.

**గుండాల :** డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్దంతి సందర్బంగా గుండాల మండల



పార్టీ కార్యాలయంలో ఏలూరి రాంరెడిడ ఆధ్వర్యంలో నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ వారు తీసుకొచ్చిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను గుర్తుచేశారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర హజ్‌కమిటీ సభ్యులు ఎండి శర్ఫుద్దీన్, మాజీ సర్పంచ్ దార సైదులు, సీనియర్ నాయకులు మాజీ అల్ర్టా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్త, పోడిశెట్టి వెంకన్న, చిందం ప్రకాష్, మండల్ మైనార్టీ అధ్యక్షులు సీరాజ్ ఉద్దీన్, దేవనబోయిన అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## చండూర్ పిహెచ్‌సి ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



చండూర్, మేజర్‌న్యూస్ : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం అడిషనల్ కలెక్ట్ వి పూర్ణచందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలో భారీ వర్షాల కారణంగా నమోదవుతున్నటువంటి జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధుల గురించి చండూర్ మెడికల్ ఆఫీసర్ మాసరాజు, డాక్టర్ సంధ్య బ్లేస్సీలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పిహెచ్‌సికు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. తర్వాత వార్డులో ఉన్నటువంటి రోగులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ గారు వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో పారిశుద్యం పాటించాలని, ఆశాలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు పెంచాలని సూచించారు.

## బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా కర్నాటి లింగయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా మండలంలోని చీకటి మామిడి గ్రామానికి చెందిన కర్నాటి లింగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బిజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డిలు ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కర్నాటి లింగయ్య మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడానికి నా శక్తి వంచన లేకుండా కృషీ చేస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు పెంబల జానయ్య, జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, జిల్లా కార్యదర్శి బోడిగ అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సతీష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌తో పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సంబంధించిన పోస్టర్‌ను. సోమవారం నకిరేకల్‌లో తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ తో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ రాష్ట్ర కార్యదర్శి జానకి రెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య మల్లం వెంకటేశం గంధంమల్ల మల్లమ్మ, మంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలోని పలు గ్రామాలను పర్యవేక్షించిన అధికారులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి, ఈదురు గాలులకు దెబ్బతిన్న ప్రదేశాలను,చెరువు కట్టలను, వంతెనలను, ఇండ్లను మండల ప్రత్యేక అధికారి బాలు,మండల అభివృద్ధి అధికారి సునీత లు సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా తగిన జాగ్రత్తలను తీసుకుంటున్నట్లు, ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది, తదితర అధికారులు పాల్గొన్నారు.

## కొమ్మాయిగూడెం గ్రామంలో శ్రీకాటమయ్య బోనాలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కొమ్మాయిగూడం గ్రామంలో గౌడ కులస్తులు శ్రీకాటమయ్యకు, శ్రీవన మైసమ్మ తల్లికి, శ్రీ ఎల్లమ్మతల్లికి గ్రామ పెద్దలు గౌడ కులస్తులు బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఎర్ర వెంకటేశం, బాలగోని నరసింహ, గోపగోని మీనయ్య, బోయపల్లి రామలింగయ్య, గుండు లింగయ్య, ఎర్ర నరసింహ, బోయపల్లిమల్లయ్య, బోయపల్లి శ్రీశైలం, ఆకిటి గణేష్, శీను, ఎర్ర తిరుమల్లేశ్, రమేష్, శంకరయ్య, మల్లయ్య, రాంగోపాల్, రామ లక్ష్మయ్య తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏజాజు ఖాతున్ సన్మానం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఎజాజ్ ఖాతూన్ ఉద్యోగ విరమణ సన్మాన సభ నల్లగొండ పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ నందు జరిగింది. వీరు టీచర్ గా విజ్ఞానజ్యోతి ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేసి డిప్యూటేషన్ పై నల్లగొండ పట్టణంలోని ఎంకేవి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పద్మా నగర్ నందు పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ ఎమ్మెల్సీ అలుగుబిల్లి నర్సిరెడ్డి హాజరైనారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎజాజ్ ఖాతూన్ టీచర్ ఎంతో క్రమశిక్షణతో, పిల్లల పట్ల ప్రేమతో, అంకితభావంతో వృత్తిని నిబద్ధతతో పని చేశారు టీచర్‌గా మంచి పేరు తెచ్చుకున్నారు. పదవి విరమణ అనంతరం వారు సేవలు మరో రకంగా విద్యార్థులకు అందించాలని ఆకాంక్షించారు. అంతే గాక పెండింగ్ డిఏలను, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా నల్లగొండ మండల విద్యాధికారి కత్తుల అరుంధతి, పద్మానగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవ్వదమనేశ్వరరావు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, నర్రా శేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నలపరాజు వెంకన్న, మురలయ్య గేర నరసింహ లక్ష్మీనారాయణ, నాగిరెడ్డి, వెంకన్న, వెంకటరమణ, నరేష్ పాల్గొన్నారు.

## పులిచింతలకు భారీగ వరద ప్రవాహం

### 21 రేడియల్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల

### ప్రాజెక్ట్ ఇన్‌ఫ్లో 5,48,059 క్యూసెక్కులు కాగా అవుట్‌ఫ్లో 43,617 క్యూసెక్కులు



చింతలపాలెం మేజర్ న్యూస్ః పులిచింతల ప్రాజుక్టుకు భారీ వరద ఉధృతి కొనసాగుతుంది. దీంతో గతంలో ఎన్నడూ లేనంతగా పులిచింతల ప్రాజెక్టుకు వరద నీరు వస్తుంది. ఎగువ ప్రాంతం నాగార్జునసాగర్ వద్ద 26 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తుండడంతో పులిచింతల ప్రాజెక్టులోకి భారీగా వ రద ప్రవాహం కొనసాగుతుంది. వరద ఉధృతి అధికంగా ఉండడంతో ప్రాజెక్టు అధికారులు 13 రేడియల్ గేట్లు 3 మీటర్లు, 5 గేట్లు 5 మీటర్లు, 3 గేట్లు 2 మీటర్లు ఎత్తి క్రిందకు నీటిని విడుదల చేస్తున్నారు. సోమవారం సాయంత్రం 5 గంటల వరకు ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్ధ్యం 45.77 టిఎంసిలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 42.16 టిఎంసీలుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులకు గాను ఇప్పటి వరకు నీటిమట్టం 172472 అడుగులకు చేరింది. పులిచింతల ప్రాజెక్టు వద్ద ఇన్‌ఫ్లో 5,48,059 క్యూసెక్కులు కాగా ప్రాజెక్టు 21 రేడియల్ ద్వారా 5,43,617 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతమైన ప్రకాశం బ్యారేజ్‌కు విడుదల చేస్తున్నారు.

## పంటపొలాలు కొట్టుకుపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : సుభాష్ నగర్ లక్ష్మీపురం గ్రామాల్లో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకి వరి పొలాలు చెరువులు వాగులు వరదలు రావటం మూలాన వరి నాటు వేసిన పొలాలకు గండ్లు పడి రైతులు బాగా నష్టపోయారిన సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్ అన్నారు. పోయిన ఖరీఫ్‌లో కూడా నీళ్లు లేక రైతులు బోర్లు కింద అనేక పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయానికి ఎండిపోయి నష్టపోయారని ఈ పంటలో కూడా అనుకోకుండా తీవ్రమైన వర్షం రావటం మూలాన రైతులు విపరీతంగా నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతుల పంట అంచనావేసి వ్యవసాయశాఖ అధికారులు ప్రభుత్వానికి అందించాలని సిపిఎం మండల కార్యదర్శి యాకూబ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల, పిచ్చిరెడ్డి, యాదగిరి, విజయ్, బన్ని, అశ్శు రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షున్ని పరమార్శించిన మాజీ ఎమ్మెల్యే

గుండాల మేజర్ న్యూస్ః హైదరాబాద్‌లో హయత్ నగర్, ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న గుండాల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఖలీల్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, పరమార్శించారు. ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సీజనల్ వ్యాదులు రాకుండా

# మురుగునీటి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి

- జిల్లా పంచాయతీ అధికారి కె.మురళి
- పారిశుధ్యం పనుల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు
- తూర్పు కాలనీ వాసులకు మిషన్ భగీరథ నీళ్ళు అందేలా చర్యలు తీసుకుంటా: డిపీఓ



మునుగోడు, మేజర్‌న్యూస్ : సీజనల్ వ్యాదులు రాకుండా మురుగునీటి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి అని జిల్లా పంచాయతీ అధికారి కె.మురళి మండల పంచాయతి అధికారులకు సూచించారు.సోమవారం మండలంలోని సింగారం గ్రామాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి పారిశుధ్యం పనులను పరిశీలించారు. అక్కడే ఉన్న గ్రామస్తులు తూర్పు కాలనీ వాసులకు గత 5 సంవత్సరాలుగా మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదని అవేదన వ్యక్తం చేస్తూ డిపిఓకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన డిపిఓ గ్రామ పంచాయతీ సిబ్బంది తో మాట్లాడగా 45 నుండి 50 పైప్‌లు వేస్తే ఆ కాలనీ కి మిషన్ భగీరథ నీళ్ళు వెళ్తాయని చెప్పారు.మిషన్ భగీరథ ఎస్‌ఈతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రెండవ వార్డులో అద్వాన్నంగా ఉన్న మురుగునీటి కాలువను పరిశీలించి వెంటనే కాలువలో పేరుకుపోయిన మట్టిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేయుటకు సిబ్బంది కొరత ఉన్నందున మునుగోడు నుండి ఆరుగురు పారిశుధ్య సిబ్బందిని గ్రామానికి పంపిస్తామని చెప్పారు. గ్రామంలో రోడ్ల వెంట చేత్త చేదారాన్ని తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. చౌరస్తాలో శిథిలావస్థలో ఉన్న పాత ఇంటి గోడలను స్వచ్ఛందంగా తొలగించివేయాలని ఇంటి యజమాని దేశెట్టి వెంకటేశ్వర్లును పిలిచి చెప్పారు. గ్రామంలోని మురుగునీటితో పాటు వరదనీరు ఊరు అవతలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరగా త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి కె.స్వరూపారాణి, పంచాయతీ కార్యదర్శి గీత, గ్రామస్థులు కుంభం చెన్నారెడ్డి,పగిల్ల శ్రీనివాస్, గజ్జెల నరేందర్,మల్లేని బోయిన సైదులు, వెంకన్న,సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడ మాజీ ఎంపీపీ పిడమర్తి రమేష్ బాబు మృతి

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మాజీ ఎంపీపీ పిడమర్తి రమేష్ బాబు సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన రమేష్ బాబు రాజకీయాల్లో వార్డు సభ్యుడిగా,గ్రామ ఉపసర్పంచ్, కోపరేటివ్ చైర్మన్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ గా గణపవరం గ్రామాన్ని కోదాడ ఎంపీపీగా పని చేసి మన్ననలు పొందారు. మృతి పట్ల కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు గ్రామ మాజీ సర్పంచ్ పొట్ట విజయ కిరణ్, హిమబిందు, సుమన్ రెడ్డి అన్ని పార్టీల నాయకులు ఆయన భౌతిక కాయన్ని సందర్శించి నివాళులు అర్పించారు.



తెగిపోయిన

# ఆంధ్ర-తెలంగాణ సరిహద్దు బ్రిడ్జి

పూర్తిగా నిలిచి పోయిన రెండు రాష్ట్రాల రాకపోకలు

కొట్టుకుపోయిన బ్రిడ్జిని పరిశీలించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

కోదాడ మేళ్లచెరువు మధ్య కొట్టుకుపోయిన కందిబండ వద్ద బ్రిడ్జి





కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ సరిహద్దు అయిన రామాపురం క్రాస్ రోడ్ వద్ద హైటెన్షన్ నెలకొంది. పాలేరు వాగు పొంగి పొర్లడంతో, ఆంధ్రాకు, తెలంగాణకు వారధిగా ఉన్న బ్రిడ్జి కూలిపోయి, రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆంధ్రాలో ప్రజలు తెలంగాణలోకి రాలేక, తెలంగాణ ప్రజలు ఆంధ్ర లోకి వెళ్లలేక ప్రయాణికులు జాతీ య రహదారిపై రెండు రోజులుగా భోజనాలు చేస్తూ సేద తీరుతున్నా రు. సామాన్య ప్రయాణికులు మా త్రం రెండు రోజులుగా తమ వద్ద ఉన్న డబ్బులు అయిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా సోమవారం భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కొట్టుకుపోయిన బ్రిడ్జి ఆంధ్ర ప్రాంతాన్ని పరిశీలించారు. రెండు రాష్ట్రాల అధికారులతో మాట్లాడి త్వరగా రాకపోకలు జరిగేలా చూస్తా నని హామీ ఇచ్చారు. ప్రస్తుతానికి ప్రయాణికులు ఎవరు కూడా ఇటువైపు రాకుండా వేరే మార్గాలను చూడాలని సూచించారు.ఏదేమైనా తిరిగి రాకపోకలు కొనసాగాలంటే రెండు వారా లు పట్టవచ్చు అని అధికారులు తెలుపుతున్నారు. మంత్రి వెంట ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కాంగ్రెస్ నాయకులు చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి,వంగవీటి రామారావు తో పాటు అధికారులు ఉన్నారు. కోదాడ నుండి హుజూర్నగర్ నియోజకవర్గంలోని మేళ్లచెరువుకు వెళ్లే రహదారిలో కందిబండ గ్రామం వద్ద ఉన్న బ్రిడ్జి వరద తాకిడికి కొట్టుకుపోయింది. దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.



# జిల్లాలో జరిగిన తుఫాన్ నష్టం పై సమీక్ష చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : హైదరాబాదు నుండి ఖమ్మంలో వరద ప్రాంతాలలో పరిశీలించేందుకు వెళ్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లా లో జరిగిన వరద నష్టం పై సమావేశంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు అక్కడ ఏర్పాటుచేసిన తుఫాన్ పై ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. కలెక్టర్‌తో పాటు జిల్లా అందు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది.

# తొగట సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా డా॥చిన్నాబత్తిని బాలరాజు



భువనగిరి మేజర్‌న్యూస్‌ఃతొగట సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు యాదాద్రిభువనగిరి జిల్లా రాయగిరి గ్రామములో నిర్వహించారు.సంఘం ఎన్నికల కమీటి ఆద్వర్యంలో నిర్వహించారు.డా॥చిన్నాబత్తిని బాలరాజు,పసల శౌరి మధ్య ఎన్నికలను నిర్వహించగా డా॥చిన్నాబత్తిని బాలరాజు 286 ఓట్ల అధిక్యంతో తన సమీప అభ్యర్ది పసల శౌరిపై అఖండ విజయం సాదించారు.ఎలక్షన్ కమీటి అధికారికంగా తొగట సంఘం నూతన అధ్యక్షులుగా డా॥చిన్నాబత్తిని బాలరాజు ఎన్నికైనట్టు ప్రకటించి, బాలరాజుకు కమీటి సమక్షంలో నియామకపు ఉత్తర్వులను అందజేసారు.ఈ సందర్బంగా తొగట సంఘంనకు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన డా॥బాలరాజు మాటలాడుతు తన గెలుపుకు సహకరించిన తొగట సభ్యులందరికి పేరు పేరున ధన్యవాదంలు తెల్పారు.రాబోవు 3 సంవత్సరాలు తన ఇచ్చిన ఎన్నికల మ్యానిఫెస్టోలోని హామీలను నూతన కమీటి సభ్యులతో కలసి అమలు చేస్తానని, వీటితో పాటు అనేక సేవా కార్యక్రమాలను అందిస్తానని తెల్పారు.తన సోంత నిధులతో సేవా, ఆర్దిక కార్యక్రమాలను నిర్వహిస్తానని తెల్పారు.

# స్వర్ణగిరిలోని పద్మావతి అమ్మవారికి పంచకలశస్నపన తిరుమంజనం



భువనగిరి మేజర్‌న్యూస్‌ఃస్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని శ్రావణ మాసం సందర్బంగా శ్రీ పద్మావతి అమ్మవారికి పంచకలశస్నపన తిరుమంజనం కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు.ఉదయం 6ః30నిమిషాలకు స్వామి వారిని మాఢవీధులలో ఊరేగిస్తూ భక్తులందరు గోవింద నామాలను పటిస్తూ మేళ తాళాలల మధ్య వేదమంత్రాలతో స్వర్ణగిరిషనికి తిరువీది ఉత్సవ సేవను ఘనంగా నిర్వమించారు.ఈ కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని స్వామి వారి దీవెనలను అందుకున్నారు.

# లబ్దిదారులకు వెంటనే డబల్‌బెడ్ రూం ఇండ్లను అందజేయాలి

## – అఖిలపక్షం

భువనగిరి మేజర్‌న్యూస్‌ఃగత ప్రభుత్వ హయంలో భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం బైపాస్ దగ్గర నిర్మించి,అర్హులైన పేదలకు పట్టాలను కూడ అందించారు.కాని ప్రభుత్వం మారడంతో లబ్దిదారులకు డబల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వడంలో కాంగ్రేస్ పార్టీ పూర్తిగా విఫలం చెందినదని అఖిల పక్ష నాయకులు



ఆరోపిస్తున్నారు.ఈ సందర్బంగా మరోక సారి లబ్దిదారులతో కలసి అఖిలపక్షం సభ్యులు కలెక్టర్ కార్యలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్బంగా పలువురు నాయకులు మాటలాడుతు లబిద్దిదారుల సోంతింటి కల కళగానే మిగిలినదని, వెంటనే లబిద్దిదారులకు డబల్ బెడ్ రూం ఇండ్లలను అందిఇవ్వాలని,అన్ని మౌలిక వసతులను కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమములో అఖిలపక్షం నాయకులు అబోతుల కిరణ్ కుమార్,ఉనబోయిన అంజనేయులు,రచ్య శ్రీనివాస్ రెడ్డి,రత్నపురం బలరాం, మాయ కృష్ణ,ఎశాల ఆశోక్, రామచంద్రయ్య,లబ్దిదారులు పాల్గోన్నారు.

## త్రైత సిద్ధాంత సమితి ఆధ్వర్యంలో

# శ్రీ కృష్ణ భగవానుడి ఊరేగింపు



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః త్రైత సిద్ధాంత ప్రభోద సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నల్గొండ కమిటి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడి ప్రతిమను శ్రీ కృష్ణజన్మాష్టమి రోజు ఆగస్టు 26న సోమవారం నాడు కొండమల్లేపల్లిలోని నల్గొండ రోడ్డు పాత ఎస్ఎల్‌బిసి ఆఫీస్ వద్ద వేదిక నిర్మించి కొలువు తీర్చి స్వామికి ప్రతిరోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా పూజలు, భగవద్గీత శ్లోక పారాయణం చేసి 8వ రోజు సెప్టెంబర్ 2న శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం వేదిక నల్గొండ రోడ్డు పాత ఎస్ఎల్‌బిసి ఆఫీస్ నుండి హైదరాబాద్ రోడ్డు మీదుగా బస్టాండు వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పుర వీధులలో అంగరంగ వైభవంగా జరిగింది. నేటి ఊరేగింపుతో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొండమల్లెపల్లి ఎస్సై రామ్మూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి పాల్గొని స్వామివారికి కాయకర్పూరం సమర్పించారు. పల్లకి మోశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక (కొండమల్లేపల్లి) నల్గొండ ఉత్సవ కమిటీ నిర్వాహకుడు , అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, పగిడిమర్రి వెంకటేశం, చంద్రమౌళి, చక్రదర్, రంగారెడ్డి, పరమేష్, కమలాకర్, బాల, లలిత తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో వరదతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే



కోదాద, మేజర్‌న్యూస్ : తుఫాన్‌తో వచ్చిన వరద వల్ల కోదాడ పట్టణంలో దెబ్బతిన్న ప్రాంతాలను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కౌన్సిలర్లు పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. నష్టపోయిన ప్రజల వద్దకు వెళ్లి వారి బాధలు తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వరదతో ఇల్లు కోల్పోయిన వారికి ఇల్లు కట్టిస్తామని, దెబ్బతిన్న రోడ్లను తిరిగి పునరుద్ధరిస్తామని తెలిపారు. పట్టణ వ్యాప్తంగా ఉన్న వాగుల పూడికలు తీయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వరదలు కొట్టుకుపోయి ఇద్దరు మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. అనంతరం తొగర్రాయి వద్ద తెగిపోయిన రోడ్డును పరిశీలించారు. చైర్ పర్సన్ సామినేని ప్రమీల, పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఎర్నేని వెంకటరత్నం బాబు, సీతయ్య, రామారావు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# స్పటిక లింగానికి పూజలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన



నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

## గుట్ట మండల పరిధిలోని దాతరపల్లి గ్రామంలో

# పంటలు పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ యాదగిరిగుట్ట మండల పరిధిలోని దాతరుపల్లి గ్రామంలో పంటలు పరిశీలించారు.అలాగే రైతులకు అధిక వానలు కురుస్తున్న కారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు.అలాగే మండలంలో జరుగుతున్న రేషన్ కార్డ్ లేక రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ ప్రక్రియను పరిశీలించారు. ఈ పర్యటనలో ఏఓ సుధారాణి, ఏఈఓ విరన్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## డిఆర్‌డిఎ పిడి శేఖర్ రెడ్డి

శాలిగౌరారం మేజర్ న్యూస్ః జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల పట్ల అధికారరులు అప్రమత్తంగా ఉండాలని నల్గొండ డిఆర్‌డిఎ పిడి శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎంపిడివో కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఉపాధిహామీ సిబ్బందితో పీడీ శేఖర్ రెడ్డి వర్షాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం భారీ వర్షాలు పడుతున్నందున ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు స్థానికంగా అందుబాటులో అప్రమత్తంగా ఉండాలని, సిబ్బంది సెలవులు పెట్టకుండా క్షేత్రస్థాయిలో ఉంటూ సమాచారాన్ని జిల్లా అధికారులకు తెలియజేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్యంపై దృష్టి పెట్టి అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మొక్కలను కూడా నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి. యాదగిరి, ఎంపిడివో గార్లపాటి జ్యోతిలక్ష్మీ, మండల వైద్యాధికారి సూర్యశిల్ప, ఎంపివో పద్మ, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య



### కాగిత రామచంద్రాపురంలో

# సాగర్ కాలువ గండిని పరిశీలించిన మంత్రి ఉత్తమ్

### భాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశం



నడిగూడేం,మేజర్‌న్యూస్:మండల పరిధి లోని కాగిత రామచంద్రాపురం లో భారీ వర్షాల కారణంగా సాగర్ ఎడమ కాల్వకు పడిన గండి ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో గతం లో ఎన్నడు లేని విధంగా వరద భీభత్సవం జరగడం భాధాకర మని కొందరు వరదల్లో చిక్కుకొని మృతి చెందడం భాధాకరం అన్నారు.కాలువ కు గండి తో రైతులకు నష్టం జరిగిందని ముఖ్యమంత్రితో మాట్లాడి రైతులకు నష్ట పరిహారం చెల్లిస్తామన్నారు. కాలువకు పడ్డ గండిని యుద్ధ ప్రాతి పదికన మూసే చర్యలు చేపట్టాలని ఎన్ఎస్పీ అదికారులను ఆదేశించారు. వరద భాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడవద్దాన్నారు. ఈకార్యక్రమం లో ఆయన వెంట ఎమ్మెల్యే పద్మావతి,జిల్లా కలెక్టర్ తేజాస నందలాల్ పవర్,ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీ నారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ జ్యోతి మధు బాబు,మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకట రెడ్డి,ప్రధాన కార్యదర్శి సుధీర్, మాజీ సర్పంచ్ రమేష్ ప్రసాద్ ఉన్నారు.

# మాజీ సర్పంచ్ అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే

### మండలంలోని పలు గ్రామాలను పర్యవేక్షించిన ఎమ్మెల్యే



నూతనకల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బికుమళ్ళ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొమ్ము నాగేశ్వరరావు సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మృతుని భౌతిక కాయానికి పూలలు మాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నాగేశ్వరరావు అంతిమయాత్రలో పాల్గొని పాడెమోసి తన ఔన్నత్యాన్ని, దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగేశ్వరరావు మృతి బికుమళ్ళ గ్రామానికి, కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. అనంతరం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో గత మూడు రోజుల నుంచి కురిసిన భారీ వర్షానికి తెగిన చెరువు కట్టను నీటితో నిండిన జిల్లా పరిషత్ పాఠశాలను, నీట మునిగిన ఇండ్లను పర్యవేక్షించారు. అనంతరం అలుగునూరు గ్రామంలో భారీ వర్షాల కారణంగా జరిగిన విషయాలను అడిగి తెలుసుకొన్నారు. అంతకుముందు గుండ్లసింగారం వద్ద గల పాలేరు వాగు పై గల బ్రిడ్జి పాక్షికంగా దెబ్బతినడంతో బ్రిడ్జిని పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో మాట్లాడి భారీ వర్షాల నేపథ్యంలో కలిగిన అవంతరాలన్నింటినీ తొలగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, జిల్లా నాయకులు మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న, అనంతల శ్రీను, కట్ట మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,భూరెడ్డి సంజీవరెడ్డి, సాబాదివాసు, వెంకట్రెడ్డి, రామసహాయం అనూప్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిట్టా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని అన్నారం షరీఫ్ దర్గాలో ప్రార్థనలు

### జిట్టా అభిమానులతో కలిసి ప్రార్థనలు నిర్వహించిన మహమ్మద్ అబ్దుల్ రావుఫ్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన జిట్ట బాలకృష్ణారెడ్డి అభిమాని మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ జిల్లాలోని తొర్రూరు దగ్గరలో ఉన్న అన్నారం షరీఫ్ దర్గాలో 20 మంది జిట్టా అభిమానులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ప్రార్థనలు నిర్వహించి ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాలకృష్ణారెడ్డి అమ్మ కీ.శే జిట్టా రాధమ్మ పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. కానీ ఈరోజు ఆయన సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందడం చాలా బాధాకరమని బాలకృష్ణారెడ్డి అభిమానులుగా ఎంతో భావోద్వేగానికి లోనవుతున్నామని అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థన (ఫాతేహా)చేశామని తెలిపారు. అనంతరం భక్తులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిట్ట అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్ పెంచాలి

### అదనపు కలెక్టర్ వినతి పత్రం అందజేసిన జూకంటి ప్రవీణ్ కుమార్



రాజాపేట మేజర్ న్యూస్ః బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ గంగాధర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో కుక్కలకు, నక్కలకు, లెక్కలు ఉన్నాయని, ఈ దేశ జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలకు లెక్కలు లేకపోవడం వలన సమస్త రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికల హామీ మేరకు బీసీల సమగ్ర కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్ పెంచుటకై స్పష్టమైప కార్యాచరణను ప్రభుత్వం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, జిల్లా నేతలు, సాయిని, నరేందర్, బొజ్జ సాంబేష్, అశోక్ చారి తదితరులు పాల్గొన్నారు.

# భరతనాట్యంలో కోదాడవిద్యార్థుల ప్రతిభ



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణానికి చెందిన చిన్నారులు శ్రీ ఆధ్య, శ్రీ ధ్యుతి తమ నృత్య ప్రతిభతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. స్థానిక తన్వి డాన్స్ అకాడమీ తిరుపతి స్వామి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఆదివారం జరిగిన కాశి విశ్వనాధుని శివతాండవం కార్యక్రమం ద్వారా కాశీ దేవాలయం నుండి ప్రశంసా పత్రం, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వంచే ప్రశంసా పత్రం, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రశంసా పత్రం అందుకున్నట్లు చిన్నారుల తల్లిదండ్రులు తెలిపారు.

# గణేష్ మంటపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

### – ఎస్ఐ పెరిక రవీందర్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : గ్రామాలలో ఈనెల 7వ తేదీ నుండి నిర్వహించే వినాయక చవితి సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మంటపాల నిర్వహణ కమిటీదారులు మంటపాల, విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పక తీసుకోవాలని ఎస్ఐ పెరిక రవీందర్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ పోలీసు డిపార్ట్మెంట్ వారి అనుమతి పొందడానికి ఆన్లైన్ లో ఈ క్రింది లింక్ ద్వారా అప్లై చేసుకోవాలని http://police-portal.tspolice.gov.in/index.htm తెలిపారు. ఉత్సవకమిటీలు మంటపాల అనుమతి కోసం ఉత్సవకమిటి, మంటపాల యొక్క అన్ని వివరాలతో పోలీసు వెబ్ సైట్ నందు ఆన్లైన్ ద్వారా దరకాస్తు చేసుకోవాలని ఆన్లైన్ దరఖాస్తు ఫారంతో పాటు విద్యుత్ శాఖ అనుమతి, హౌస్ ఓనర్ పర్మిషన్, స్పీకర్స్ కోసం అనుమతి అప్లికేషన్, పోలీసు స్టేషన్ నందు సమర్పించాలని, డీజేలకు అనుమతి లేదని తెలిపారు. దరఖాస్తులను తాము పరిశీలించి అనుమతి నిమిత్తం డీఎస్పికి దరఖాస్తును పంపడం జరుగుతుందని వాటిని పరిశీలించి అన్నీ సక్రమంగా ఉన్న యెడల సంభందిత పర్మిషన్ మంజూరు చేస్తారని సక్రమంగా లేనియడల దరఖాస్తు తిరస్కరించ బడుతుందని అనుమతి పత్రాన్ని గణేష్ మంటపాల నిర్వహణ కమిటీ దారులు విధిగా మంటపాల్లో విగ్రహం దగ్గర నిమజ్జనం అయ్యేంతవరకు అతికించాలని పోలీసు వారు ఇట్టి పత్రాన్ని నిమజ్జనం అయ్యె వరకు ప్రతిరోజూ చెక్ చేస్తారని అన్నారు.

# సిపిఎం ప్లినరిలో నల్గొండ రిపోర్ట్ ఇస్తున్న దండేంపల్లి సత్తయ్య

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సోమవారం మిర్యాలగూడలో జరుగుతున్న సిపిఎం జిల్లా ప్లీనరీ సమావేశంలో నల్గొండ పట్టణ కార్యక్రమాల రిపోర్టు వివరిస్తున్న జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య.

